## క్షేత్ర ప్రదర్శన సదస్సు



రైతును సన్మానిస్తున్న కంపెనీ ప్రతినిధులు

లక్సెట్టిపేట, ఏప్రిల్ 19 : ఇటిక్యాల గ్రామంలో వేముల రాజ గురువయ్య పొలంలో శుక్రవారం జీనెట్స్ షీడ్స్ కంపెని ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ.. చిట్టిపొట్టి అనే సన్నరకం రోగాలను తట్టుకొని అధిక దిగుబడినస్తుందన్నారు. అనంతరం రైతు రాజ గురువయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపెని ప్రతినిధి రాజశేఖర్, ఫీల్డ్ స్టాఫ్ కరుణాకర్, రాకేశ్, డిస్ట్రిబ్యూటర్స్ బాలాజీ, సంతోష్, బొల్లం సందీప్, రైతులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్19 : భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అంకుసాపూర్‌లో చోటుచేసుకుంది. పట్టణ సీఐ సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మెంగ్రే గౌరీబాయ్(36) కొద్దిరోజులుగా తన భర్త తిరుపతి వేదిస్తున్నాడు. ఇదే క్రమంలో గొంతు పిసికి కడుపులో తన్నడంతో గురువారం గడ్డి మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేసుకుంది. మంచిర్యాల మాక్స్ కేర్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి తొమ్మిది గంటలకు మృతి చెందిందని తల్లి పుంజుబాయ్ తెలిపింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తిరుపతిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

కెరమెరి, ఏప్రిల్ 19: మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఆనంద్‌రావ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కెస్లాగూడ పంప్‌హౌజ్ వద్ద కార్మికులతో నిరసన వ్యక్తం చేశారు. కార్మికులు బుద్ధయ్య, చరణ్, శ్రీనివాస్, సిద్ధు, రవి, ప్రకాశ్, శంకర్, కిరణ్, సుశీల్, విజేశ్, నితిన్ తదితరులున్నారు.

## ఆర్థిక సాయం అందజేత

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 19 : మండలంలోని కౌటగూడాలో గెడం లక్ష్మణ్ కుటుంబానికి శుక్రవారం ఆసిఫాబాద్ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరావు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన గేడం లక్ష్మణ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## గురుకుల పాఠశాలకు విద్యార్థుల ఎంపిక





ఆత్రం లక్ష్మీప్రసన్న, ఎర్గటి అభిత

రెబ్బెన, ఏప్రిల్ 19 : మండలంలోని ఇందిరానగర్‌లో గల లేతన్‌గూడ ప్రభుత్వ పాఠశాలల నుంచి ఇద్దరు విద్యార్థులు గురుకుల ఫలితాలు మొదటి ఫేస్‌లో ఎంపిక కావటం జరిగిందని హెచ్ఎం దొడ్డిపట్ల రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు పరీక్ష రాయగా అందులో అత్రం లక్ష్మీప్రసన్న, ఎర్గటి అభితలు ఎంపిక కావటం జరిగిందని పేర్కొన్నారు.

## ఒకరిపై కేసు

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19 : రామకృష్ణాపూర్ యువత జనం కోసం సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్ ఎర్రబెల్లిపై గురువారం అసభ్యకరమైన పోస్టులు పెట్టి స్థానిక పాత్రికేయులను ఇబ్బందికి గురి చేసిన రాజేశ్‌పై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ జీ రాజశేఖర్ తెలిపారు. ఓ పత్రికా విలేకరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టి, రాజకీయ పార్టీల మధ్య గొడవలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



కోటపల్లి నుంచి..



జైపూర్ నుంచి..



మందమర్రి : మందమర్రి నుంచి..

# ఈశ్వర్‌ను గెలిపించుకుందాం

- బీఆర్ఎస్ నాయకుల పిలుపు
- పెద్దపల్లిలో నామినేషన్ దాఖలు చేసిన కొప్పుల
- జిల్లా నుంచి తరలిన నాయకులు, కార్యకర్తలు

చెన్నూర్, ఏప్రిల్ 19 : బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పెద్దపల్లిలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ విప్ బాల్క సుమన్ పిలుపు మేరకు జిల్లా నుంచి నాయకులు పెద్ద సంఖ్య లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. అబద్ధపు హామీలు, మోసాలను గడపగడపకూ వెళ్లి ప్రజలకు వివరిస్తామని తెలిపారు. వారిలో చెన్నూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు రెవెల్లి మహేశ్, తుమ్మ రమేశ్, సుధాకర్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, నాయిని సతీశ్, లక్ష్మణ్, నెన్నల భీమయ్య ఉన్నారు.

చెన్నూర్ రూరల్, ఏప్రిల్ 19 : చెన్నూర్ మండలం కిష్టంపేట, ఆస్నాద్, కొమ్మెర, నాగాపూర్, ముత్తరావుపలి గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. వారిలో ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ తిరుపతి, నాయకులు రత్న సమ్మిరెడ్డి, అయిత సురేశ్ రెడ్డి, బుర్ర రాకేశ్ తదితరులు పాల్గొన్నారు..

**కోటపల్లి నుంచి..**

కోటపల్లి, ఏప్రిల్ 19 : కోటపల్లి మండలం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. రైతు వ్యతిరేఖ విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెబుతారని వారు పేర్కొన్నారు.

**జైపూర్ నుంచి..**

జైపూర్, ఏప్రిల్ 19 : జైపూర్ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లినట్లు మండల ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి తెలిపారు. తరలిన వారిలో వైస్ ఎంపీపీ పెద్దపల్లి రమేశ్, సీనియర్ నాయకులు మేడి తిరుపతి, ఆర్నె సమ్మయ్య, వెంకాగౌడ్, పూదరి మల్లేశ్ తదితరులున్నారు.

**మందమర్రి నుంచి..**

మందమర్రి, ఏప్రిల్ 19 : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన బీఆర్ఎస్, టీబీజీకేఎస్, యువజన, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పెద్దపల్లికి తరలివెళ్లారు. అంతకుముందు స్థానిక మార్కెట్ ఏరియాలోని టీబీజీకేఎస్ కార్యాలయం వద్దకు చేరుకున్న నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తరలిన వారిలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు జె రవీందర్, మేడిపల్లి సంపత్, బడికెల సంపత్, ఓ రాజశేఖర్, ఎండీ అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, బండారు సూరిబాబు, మద్ది శంకర్, బర్ల సదానందం, ఈశ్వర్, కనకం రవీందర్, చేపూరి లక్ష్మణ్, సోషల్ మీడియా ఇన్‌చార్జిలు సీపెల్లి సాగర్, విరుగురాల వికాస్, బెల్లం అశోక్, మహిళా నాయకులు ఎర్ర రజిత, చిప్పకుర్తి రేఖ, స్వరూప, జరీనా, సుజాత, లలిత, సందుపట్ల సుజాత, రమాదేవి, సైరాబాను, కల్పన, శారద, సులోచన తదితరులున్నారు.



చెన్నూర్ : చెన్నూర్ నుంచి పెద్దపల్లికి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

**దండేపల్లి నుంచి..**

దండేపల్లి, ఏప్రిల్ 19 : దండేపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. తరలిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, వైస్ చైర్మన్ అక్కల రవి, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**శ్రీరాంపూర్ నుంచి..**

శ్రీరాంపూర్, ఏప్రిల్ 19 : శ్రీరాంపూర్ ఏరియా నుంచి టీబీజీకేఎస్, నాయకులు, కార్యకర్తలు తలివెల్లారు. శ్రీరాంపూర్ ఏరియా టీబీజీకేఎస్ కేంద్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, పెట్టం లక్ష్మణ్, బండి రమేశ్, పానగంటి సత్తయ్య, పుప్పాల సంపత్, తొంగల రమేశ్, అన్వేష్ రెడ్డి, సాదుల భాస్కర్, పొగాకు రమేశ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, సాయి తదితరులు వెళ్లారు.

**రామకృష్ణాపూర్ నుంచి..**

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19 : క్యాతనపల్లి మున్సిపాలిటీ నుంచిబీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, సీనియర్ నాయకుడు రాజారమేశ్‌బాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. 300 మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత వెళ్లారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు జాడీ శ్రీనివాస్, పోగుల మల్లయ్య, గడ్డం సంపత్ కుమార్, పార్వతి విజయ, బైరమల్ల మెగిలయ్య, రామిడి కుమార్, గోపు రాజం, నందిపేట సదానందం, గడ్డం రాజు, రేణుకుంట్ల పోచయ్య, చంద్రకిరణ్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



దండేపల్లి : జై తెలంగాణ నినాదాలు చేస్తున్న నాయకులు



శ్రీరాంపూర్ నుంచి..



రామకృష్ణాపూర్ : క్యాతనపల్లి నుంచి..

## ఆత్రం సక్కును గెలిపించాలి

పెంచికల్ పేట్, ఏప్రిల్ 19 : ఆదిలాబాద్ పార్లమెంట్ బీఆరెఎస్ అభ్యర్థిగా అత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని మండల బీఆర్ఎస్ నాయకులు బిట్టు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రచారానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్ గౌడ్, ఆశన్న, రాజన్న, లచ్చన్న ,శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశమైన బీఆర్ఎస్ నాయకులు



నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగించాలి

జైపూర్, ఏప్రిల్ 19 : గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని మంచిర్యాల డీపీవో వెంకటేశ్వర్‌రావు అన్నారు. మొబైల్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా శుక్రవారం మండలంలోని రామరావుపేట గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో తిరుగుతూ పారిశుధ్యం పరిశీలించి, రోడ్లపై ప్లాస్టిక్ లేకుండా శుభ్రం చేయించాలని సూచించారు. అలాగే మిషన్ భగీరథ, బోర్ వెల్ మోటర్లను పరిశీలించారు. వేసవి దృష్ట్యా తాగునీటికి సమస్య లేకుండా చూసుకోవాలని, ఎక్కడైనా సమస్య ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అనిల్‌తో పాటు పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



పంచాయతీలో రికార్డులు పరిశీలిస్తున్న డీపీవో

## కొనసాగుతున్న ఫుట్‌బాల్ పోటీలు

రెబ్బెన, ఏప్రిల్ 19 : బెల్లంపల్లి ఏరియా గోలేటి శ్రీ భీమన్న క్రీడా మైదానంలో గురువారం వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన వేణుగోపాల్ మెమోరియల్ ఇన్విటేషనల్ ఫుట్‌బాల్ టోర్నీ రెండవ రోజు శుక్రవారం కొనసాగింది. కామారెడ్డి, హైద్రాబాద్, సోమగూడెం, బెబిన్ హైద్రాబాద్ క్లబ్ జట్లు సేమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయని, శనివారం ఉదయం ఆయా జట్లు తలపడి ఫైనల్‌కు చేరుకున్నాయని నిర్వహకులు తెలిపారు. ఫైనల్ మ్యాచ్ కు నిర్వహించి రన్నర్, విన్నర్‌కు నగదుతో పాటు ట్రోఫీలు అందించటం జరుగుతుందని నిర్వహకులు పెర్కొన్నారు.



ఫుట్‌బాల్ క్రీడల్లో తలపడుతున్న జట్లు

## హ్యాండ్‌బాల్ ప్రీమియర్ లీగ్ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సభ్యులు

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 19 : తెలంగాణ హ్యాండ్‌బాల్ ప్రీమియర్ లీగ్–2024 పోస్టర్లను సీసీసీ నస్పూర్ సాధన ఎక్సలెన్సీ పాఠశాలలో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల శ్రీధర్ మాట్లాడుతూ.. అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటిసారిగా నస్పూర్‌లో 24 నుంచి 26వ తేదీ వరకు హ్యాండ్‌బాల్ ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి వెంకటేశ్, అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి మారయ్య, శ్రీలక్ష్య సాధన కబడ్డీ స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి కార్తిక్, శివాజీ సైనిక్ స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి సాయికుమార్, హనుమాన్ కోచ్ మాడుగుల శ్రావణ్, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సభ్యులు సిరంగి శ్రీధర్, రాంపురం నరేశ్, పున్నం సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేయవద్దు



ఝరి పంచాయతీలో మాట్లాడుతున్న డీపీవో భిక్షపతి గౌడ్

కెరమెరి, ఏప్రిల్ 19: గ్రామాలో పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు శుభ్రత పాటించేలా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి భిపక్షపతి గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఝరి గ్రామపంచాయతీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంటా ఎంపీడీవో కృష్ణారావు, ఎంపీవో మహ్మద్ అమ్జద్, ప్రత్యేక అధికారి స్వర్ణలత, కార్యదర్శి మహ్మద్ వాజీద్ పాల్గొన్నారు.

## జంతుశాస్త్రం అధ్యాపకుడికి డాక్టరేట్

చెన్నూర్ రూరల్, ఏప్రిల్ 19 : మండలంలోని కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకుడు దారిశెట్టి కృష్ణగోపాల్ రావుకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ప్రిన్స్‌పాల్ శ్రీదేవి తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సహరాన్‌పూర్‌లోని గ్లోకల్ యూనివర్సిటీ నుంచి ఆచార్యులు డాక్టర్ వంశీధర్ సింగ్ పర్యవేక్షణలో జంతుశాస్త్ర విభాగంలో పునరుత్పత్తి ఆరోగ్యం గురించి కౌమార అవగాహన వైబరిపై పరిశోధన చేసినందుకు శుక్రవారం పీహెచ్‌డీ ప్రధానం చేశారని పేర్కొన్నారు.

## భర్త ప్రోత్సాహంతో డాక్టరేట్..



డాక్టరేట్ సాధించిన సుమలతను సన్మానిస్తున్న అధ్యాపకులు

మందమర్రి, ఏప్రిల్ 19 : తన భర్త ప్రోత్సాహంతో డాక్టరేట్ సాధించానని మందమర్రి పట్టణానికి చెందిన గాదం సుమలత పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మెడికల్ సైన్సెస్ నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో డెవలప్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఎక్స్‌ట్రాక్షన్ మోడల్ ఫర్ సైంటిఫిక్ ఆర్టికల్స్ యూజింగ్ మిషన్ లెర్నింగ్ టెక్నిక్స్‌లో పీహెచ్‌డీ పట్టా పొందానని పేర్కొన్నారు. గతంలోనే తన తల్లిదండ్రులను కోల్పోయానని, భర్త సంపత్ ప్రోత్సాహంతోనే ముందుకుసాగుతున్నానని తెలిపారు. 20 ఏండ్లుగా అధ్యాపక వృత్తిలో పని చేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## శాంతిఖని గని కార్మికుల సైకిల్ ర్యాలీ

బెల్లంపల్లి, ఏప్రిల్ 19 : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శాంతిఖని గని కార్మికులు శుక్రవారం సైకిల్ ర్యాలీ తీశారు. శాంతిఖని గ్రూప్ ఏజెంట్ విజయప్రసాద్ జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. గని నుంచి ఫ్యాన్‌హౌస్ వరకు తిరిగి గని వరకు సాగింది. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఇంజినీర్ బసవరాజు, మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా, పిట్ ఇంజినీర్ రాంబాబు, బీఎం ఇన్‌చార్జి ముస్తఫా, వెంటిలేషన్ అధికారి పూర్ణచందర్, సంక్షేమాధికారి సత్యనారాయణ, టీబీజీకేఎస్ నాయకులు రాజనాల రమేశ్, కొట్టే రమేశ్, సిద్ధంశెట్టి సాజన్, లింగాల కిరణ్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఓటేసిన ‘సరిహద్దు’ ప్రజలు



లెండిగూడ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు వచ్చిన ప్రజలు

కెరమెరి, ఏప్రిల్ 19 : మహారాష్ట్ర పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దు వివాదాస్పద గ్రామాల ప్రజలు శుక్రవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు. సరిహద్దు ప్రాంతంలోని లెండిగూడలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా, 14 గ్రామాల ప్రజలు ఉత్సాహంగా వచ్చి ఓటు వేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా మహారాష్ట్ర పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సాధించిన విద్యార్థులు

నస్పూర్, ఏప్రిల్ 19 : మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సాధించారని ప్రిన్సిపాల్ సుమతి తెలిపారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ట్రైనింగ్ కం ప్లేస్‌మెంట్స్‌లో భాగంగా కళాశాలకు చెందిన 24 మంది టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ కరీంనగర్‌లో ఈ నెల 1 నుంచి 6 వరకు ట్రైనింగ్ తీసుకున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా చివరి రోజు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించగా, 14 మంది వివిధ కంపెనీల ఇంటర్వ్యూలో ఎంపికయ్యారని తెలిపారు.

## వందరోజుల పనికల్పించాలి

జన్నారం, ఏప్రిల్ 19 : ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డు ఉన్న వారందరికీ వందరోజుల పని కల్పించాలని మంచిర్యాల డీఆర్డీవో దత్తారాం పేర్కొన్నారు. మండలంలోని కిష్టాపూర్‌లో శుక్రవారం పనులను పరిశీలించారు. అందరికీ పని కల్పించడంతోపాటు, వారికి సరైన కూలీ పడేలా చూడాలని, పని ప్రదేశంలో వసతులు వివరించారు. అయన వెంట ఏపీవో రవీందర్ ఉన్నారు.

## మల్కేపల్లి ఆశ్రమ పాఠశాల తనిఖీ

కాసిపేట, ఏప్రిల్ 19 : మంచిర్యాల జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మాడావి గంగారాం, ఏసీఎంవో రాజమౌళితో కలిసి కాసిపేట మండలం మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అజ్మీర నరసింహను విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఎస్ఏ 2 పరీక్షల నిర్వహణను పరిశీలించారు.

## వేసవి క్రీడా శిబిరాలకు వివరాలు సమర్పించాలి

నస్పూర్, ఏప్రిల్ 19 : గ్రామీణ ప్రాంతాల్లో వేసవి క్రీడా శిబిరాల నిర్వహణ కోసం ఆసక్తి గల సీనియర్ క్రీడాకారులు, పీఈటీలు, పీడీలు వివరాలు సమర్పించాలని మంచిర్యాల జిల్లా క్రీడా యువజన సర్వీసుల శాఖ అధికారి కీర్తి రాజ్‌వీరు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 26న జిల్లా క్రీడాధికార సంస్థ కార్యాలయంలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందజేయాలని కోరారు. వివరాలకు 99635 39234 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 19 : మే 1నుంచి 31 వరకు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా డీవైఎస్‌వో రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల సీనియర్ ఈ నెల 25లోపు డీవైఎస్‌వో కార్యాలయంలో గడువులోగా క్రీడా సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వివరాలకు 80080 90626 సంప్రదించాలన్నారు.

## ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావుపై కేసు

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 19: మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావుపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వీ రాములు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 17న శ్రీరామ నవమిని పురస్కరించుకొని పాత మంచిర్యాలలోని రామాలయం, శివాలయం, భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకకు ఆయన హాజరై ఆలయ అభివృద్ధి కోసం రూ.లక్ష విరాళం అందించాడు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా విరాళమిచ్చాడని ‘నమస్తే తెలంగాణ’ పత్రిక వెలుగులోకి తీసుకువచ్చింది. స్పందించిన ఎన్నికల అధికారులు ఎమ్మెల్యే పై కేసు నమోదు చేశారు.

## ఒకరి అదృశ్యం

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 19 : మంచిర్యాల జిల్లా ప్రభుత్వ దవాఖానకు చికిత్స కోసం వచ్చి చెన్నూర్‌కు చెందిన సగరం చిరంజీవి (35) అదృశ్యమైనట్లు పట్టణ ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. చిరంజీవి అనారోగ్యతో 15న దవాఖానలో చేరాడు. 17న తెల్లవారు జామున బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి కనబడడంలేదని చిరంజీవి భార్య రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. చిరంజీవి లేత గులాబీ కలర్ షర్టు, బ్లాక్ పాయింట్ వేసుకున్నాడని, ఆచూకి తెలిసిన వారు 8712656534, 8712656535 నంబర్‌కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ విషయంపై ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ హరీశ్ చంద్రా రెడ్డిని వివరణ కోరగా, తను లివ్‌లో ఉన్నట్లు, విషయం తన దృష్టికి ఎవరూ తీసుకరాలేదన్నట్లు సామాచారమిచ్చారు.

## కాసిపేట-2 గని సందర్శన

కాసిపేట, ఏప్రిల్ 19 : మందమర్రి ఏరియా కాసిపేట–2 ఇంక్లైన్ గనిని మందమర్రి ఏరియా జీఎం మనోహర్ సందర్శించారు. అధికారులతో కలిసి మ్యాన్ రైడింగ్ పనులను పరిశీలించారు. అనంతరం గనిలో పని ప్రదేశాలను పరిశీలించి, తగు సూచనలు చేశారు. ఆయన వెంట ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఏజెంట్ రామదాసు, ఇంజినీర్ రామ్ ప్రసాద్, గని మేనేజర్ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## విరమణ ఉపాధ్యాయుడికి సన్మానం

కాసిపేట, ఏప్రిల్ 19 : కాసిపేట మండలం దేవాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు వేముల దామోదర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం హెచ్ఎం, మండల నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేశ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ధర్మరావుపేట హెచ్ఎం సుధాకర్ నాయక్, రిటైర్డ్ హెచ్ఎంలు కృష్ణ భాస్కర్, నరసింహారెడ్డి, తపస్ నాయకులు బండి రమేశ్, రవికుమార్, రిటైర్ ఉపాధ్యాయులు గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు సురేశ్‌బాబు, అంజాత్ పాషా, లచ్చన్న, రాజేశం,రాజేశ్, అనిత, మహేశ్, రజిత, దేవాపూర్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సీసీవో రాంబాబు, సీఆర్పీ మంతెన రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేలం విధానానికి అనుకూలం

శ్రీరాంపూర్, ఏప్రిల్ 19 : సింగరేణి సంస్థ బొగ్గు గనులు తీసుకునేందుకు జరిగే వేలం పాటలో పాల్గొనడంపై తమ ఐఎన్‌టీయూసీ ఆనకూల నిర్ణయం తీసుకున్నదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ జనక్‌ప్రసాద్ పేర్కొన్నారు. గోదావరిఖని బృందావనం గార్డెన్‌లో ఈ నెల 21న నిర్వహించనున్న ఐఎన్టీయూసీ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన విడుదల చేశారు. సమావేశంలో ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు కలవేణ శ్యాంకుమార్, ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు, కార్యదర్శి భీంరావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గరిగె స్వామి, నాయకులు పేరం రమేశ్, పెట్టం శ్రీనివాస్, వెంగళ కుమారస్వామి, నీలం సదయ్య, ప్రభాకర్, తిరుపతిరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్థలం కేటాయించాలి

నస్పూర్, ఏప్రిల్ 19 : మంచిర్యాల పట్టణంలో బీసీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు శుక్రవారం ఏవో రాజేశ్వర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు జైపాల్‌సింగ్, మహేశ్, రాజు, సతీశ్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పరికరాలు అందించాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 19 : గనులు, డిపార్ట్‌మెంట్లలో కార్మికులకు యాజమాన్యం నాణ్యమైన పనిముట్లు, పరికరాలు అందించాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వీ సీతారామయ్య డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఎస్సార్పీ–1 గనిపై శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాసిరకం పనిముట్లు, పరికరాల వల్ల కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సమావేశంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా, పిట్ కార్యదర్శి దాడి రాజయ్య, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, నాయకులు బాబు, కామెర వేణు, అనంతరెడ్డి, వంశీ, ప్రకాశ్, శ్రీనివాస్, అక్బర్ పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ నిలిపివేయాలి

తాండూర్, ఏప్రిల్ 19 : బెల్లంపల్లి ఏరియా గోలేటి సీహెచ్‌పీ, బెల్లంపల్లి ఏరియా దవాఖానలో సింగరేణి కార్మికులు తమ అనువైన చోట పనిచేసేందుకు అవకాశం కల్పిస్తామని అక్రమ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఐటీయూసీ కార్మిక సంఘం నేతలపై సింగరేణి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పే రం శ్రీనివాస్, కేంద్ర కమిటీ సభ్యుడు సంగెం ప్రకాశ్‌రావ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గోలేటి సీహెచ్‌పీ, బెల్లంపల్లి ఏరియా దవాఖానలో అవకాశాలున్నాయని 30 మంది ఖైరిగూడ ఉపరితల గని కార్మికుల నుంచి ఏఐటీయూసీ సంఘ నాయకులు దరఖాస్తులు తీసుకున్నారని పేర్కొన్నారు. యాజమాన్యం నోటీసు బోర్డు ద్వారా ఇప్పటి వరకు ఏ ప్రకటనా చేయలేదని తెలిపారు. ఒకవేళ అలా అవకాశం ఉంటే కంపెనీ ద్వారా డైరెక్ట్‌గా దరఖాస్తులు స్వీకరించాలి పేర్కొన్నారు. యాజమాన్యం ఐటీయూసీకి కాంట్రాక్టు ఇచ్చినట్టు కార్మికులు భావిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై యాజమాన్యం, అధికారులు, జీఎం తక్షణమే స్పందించాలని కోరారు.